## వృథాగా మిషన్ భగీరథ నీరు



వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలోని చౌరస్తా సమీపంలో మిషన్ భగీరథ పైపులైన్ పగిలి నీరంతా వృథాగా పోతున్నది. వేసవికాలం దృష్ట్యా నీరు వృథాగా పోతున్నదని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. సమీపంలోని వరి పొలాల్లోకి నీళ్లు పోయి పంటలు దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

-కోరుట్ల రూరల్, ఏప్రిల్ 6

## అసంపూర్తిగా గ్రామ పంచాయతీ భవనం


- పిల్లర్ల దశలోనే నిలిచిపోయిన పనులు
- త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని గ్రామస్తుల వేడుకోలు



పిల్లర్ల దశలోనే నిలిచిపోయిన గ్రామ పంచాయతీ భవనం

సారంగాపూర్, ఏప్రిల్ 6: సారంగాపూర్ మండలం ధర్మనాయక్ తండా గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు పిల్లర్ల దశలోనే నిలిచిపోయాయి. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ధర్మనాయక్ తండాను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు. భవన నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు చేసింది. 2024 జనవరి 20న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ భూమి పూజ చేసి, పనులు ప్రారంభించారు. కాగా, పిల్లర్ల వరకు నిర్మించి పనులు నిలిపివేశారు. దీంతో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. ఈ విషయమై పీఆర్ ఏఈ రాజమల్లయ్యను వివరణ కోరగా నిధులు రాకపోవడంతో కాంట్రాక్టర్ పనులు నిలిపివేసినట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి భవన నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి



గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు పిల్లర్ల దశలోనే నిలిచిపోయాయి. మొదట ఆన్‌లైన్ లేదని కొన్ని రోజులు పనులు నిలిపివేశారు. ఆన్‌లైన్ అయినా పనులు ప్రారంభం కావడం లేదు. అద్దె భవనంలోనే అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి భవన నిర్మాణ పనులు పూర్తి చేసి వినియోగంలోకి వచ్చేలా చూడాలి.

-భుక్యా సంతోష్‌కుమార్, తాజా మాజీ సర్పంచ్, ధర్మనాయక్ తండా

## ప్రజారంజక పాలకుడు.. శ్రీరామచంద్రుడు



సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులు

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మారుతీనగర్, ఏప్రిల్ 6: ప్రజారంజక పాలకుడు శ్రీరామచంద్రుడు అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని కోదండరామాలయంలో ఆదివారం సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహించగా, స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మాట్లాడుతూ, సకల గుణ సంపన్నుడు శ్రీరాముడని, ఎన్ని కష్టాలు ఎదురైనా ఏనాడు ధర్మం వీడలేదని, రామచంద్రుడి పాలన ప్రజారంజకంగా సాగిందని, శ్రీరాముడి జీవితం తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. అంతకు ముందు ఖాదీ హనుమాన్ ఆలయం నుంచి స్వామివారి ఉత్సవమూర్తుల ఎదుర్కోలు కార్యక్రమానికి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు హాజరయ్యారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సీతారాముల కల్యాణాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదంతో పాటు రామరసాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. యువజన, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మజ్జిగ, తాగునీరు ఏర్పాటు చేశారు. నాట్యమండలి ఆధ్వర్యంలో శ్రీరాముడి జీవితగాథను వివరిస్తూ చిన్నారులు ప్రదర్శించిన నాట్య, నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కళాకారులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శాలువాలతో సత్కరించి, అభినందించారు. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయాల్లో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ పూజలు



జగిత్యాల రూరల్: చలిగల్ హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

సారంగాపూర్/జగిత్యాల రూరల్, ఏప్రిల్ 6: సారంగాపూర్ మండలం రంగపేట, ఒడ్డెరకాలనీ, జగిత్యాల అర్బన్, రూరల్ మండలం తిప్పన్నపేట, చలిగల్ గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల్లో ఆదివారం జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత ప్రత్యేక పూజలు చేశారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు తేలు రాజు, ప్యాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ సాగి సత్యంరావు, మాజీ ఎంపీపీ లక్ష్మి, నాయకులు వెంకటేశ్, మైపాల్ రెడ్డి, బాపి రాజు, గంగారెడ్డి, రమేశ్, తిరుపతి, కిషన్, సురేశ్, లవన్, కాసు తిరుపతి, సాయి, ఆనందరావు, తిరుపతి, మహేశ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



మాట్లాడుతున్న డీఈవో రాము

మేడిపల్లి, ఏప్రిల్ 6: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా విద్యాధికారి రాము సూచించారు. భీమారం జడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ, విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రజాప్రతినిధులు, అధికారులను శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో యాళ్ల మధుసూదన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు జవ్వాజి అశోక్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ లావణ్య, మాజీ సర్పంచ్‌లు అరుణ, రఘు, లక్ష్మి, రాజిరెడ్డి, స్వప్న, రాజేందర్, ఉపాధ్యాయులు శ్రీధర్, నరేంధర్, రమేశ్, ప్రసాద్, తిరుమలేశ్, రాజ్‌కుమార్, నీలిమ, జయశ్రీ, నజీమా, సాహెబా, సంధ్యారాణి, ఎస్తార్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

## అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్‌గా గజానందం



గజానందం

మేడిపల్లి, ఏప్రిల్ 6: మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన బండ్ల గజానందంను అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్‌గా ఎన్నుకున్నట్లు క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అలైబాల గంగాధరశాస్త్రి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గజానందంను క్లబ్ జిల్లా ప్రతినిధులు కటుకం రాజేంద్రప్రసాద్, కటుకం సురేందర్, కైలాస నాగేశ్వర్‌రావు, రాజశేఖర్, తొగరి లక్ష్మీపతి, కొక్కుల శంకర్, పొద్దుటూరి రాజేశ్వర్‌రెడ్డి, ధరందీప్, బెల్లాల ఎల్లారెడ్డి శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## 'లిటిల్ జీనియస్'లో అలరించిన వీడ్కోలు హంగామా



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కోరుట్ల, ఏప్రిల్ 6: పట్టణంలోని లిటిల్ జీనియస్ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు ఆదివారం స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి నరేశం మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవు, డాక్టర్ స్వీతి అనూప్‌రావు, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు యూసూఫ్ అలీ, ప్రిన్సిపాళ్లు కలకుంట్ల రాధాకృష్ణ, వినోద, సంధ్యారాణి, డైరెక్టర్ కొత్త రాజు, అడ్వైజర్ కటుకం శంకర్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లు బండి లావణ్య, జ్యోతి, ఉపాధ్యాయులు ప్రమీల, సుధాకర్, జీవిత, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

తెలంగాణచౌక్, ఏప్రిల్ 6: బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని భారతీయ బ్రాహ్మణ పరిషత్ జాతీయ అధ్యక్షుడు శ్రీరాంభట్ల దీపక్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలో పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ, బ్రాహ్మణ పరిషత్‌కు బీఆర్‌ఎస్ ప్రభుత్వం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను కేటాయించలేదన్నారు. విదేశీ విద్య కోసం ప్రతి విద్యార్థికి రూ.40 లక్షలు మంజూరు చేయాలని కోరారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 500 కోట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. అర్చక వృత్తిలో కొనసాగుతున్న బ్రాహ్మణకులకు ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాలకు ధూప దీప నైవేద్యం పథకాన్ని వర్తింప చేయాలని కోరారు.

## సమస్యల పరిష్కారంలో సర్కారు విఫలం

చిగురుమామిడి, ఏప్రిల్ 6: ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ధర్మసమాజ్ పార్టీ (డి.ఎస్.పి) జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేశ్ విమర్శించారు. సాగు, తాగునీరు అందించడంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోలేదన్నారు. వేల ఎకరాల్లో వరి పంటలు ఎండిపోయాయని, అప్పు తెచ్చి సాగు చేసిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట డి.ఎస్.పి ఆధ్వర్యంలో విశారదన్ మహారాజ్ ఈనెల 14న ఆదిలాబాద్ కేంద్రంగా ప్రారంభించనున్న లక్ష కిలోమీటర్ల రథయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు.



కొడిమ్యాల: కొండగట్టులో సీతారాముల విగ్రహాలను కల్యాణ మండపానికి తీసుకొస్తున్న అధికారులు, అర్చకులు



జగిత్యాల: ధరూర్ క్యాంపులో సీతారాముల కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

# కమనీయం.. రాములోరి కల్యాణం

- ఊరూరా శ్రీరామనవమి వేడుకలు
- పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు

జగిత్యాల/కోరుట్ల/కోరుట్ల టౌన్/మేడిపల్లి/మెట్‌పల్లి టౌన్/కథలాపూర్/రాయికల్/సారంగాపూర్/కొడిమ్యాల/వెల్గటూర్/ఇబ్రహీంపట్నం/ పెగడపల్లి/మల్లాపూర్, ఏప్రిల్ 6: శ్రీరామ నవమి సందర్భంగా జిల్లాలోని పలు ఆలయాల్లో సీతారాముల కల్యాణోత్సవం కనుల పండువగా సాగింది. వివిధ ఆలయాలు, కాలనీల్లో అర్చకులు, వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సాగిన కల్యాణ వేడుకలను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కాగా, జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపు కోదండరామాలయంలో సీతారాముల కల్యాణం జరిపించగా, మున్సిపల్ కమిషనర్ స్పందన ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. మార్కండేయ ఆలయంలో వేద పండితుడు తిగుళ్ల విషుశర్మ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం జరిపించగా, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి దంపతులు తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. అలాగే, జిల్లా కేంద్రంలోని పలు ఆలయాల్లో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత ప్రత్యేక పూజలు చేశారు. కోరుట్ల పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ప్రత్యేక పూజలు చేశారు. రాయికల్ మండలంలోని పలు ఆలయాల్లో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. సారంగాపూర్ మండలం రంగపేటలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం జరిపించారు. ఈ వేడుకల్లో ఈవో శ్రీకాంతరావు, అర్చకులు, ఆలయ పర్యవేక్షకుడు చంద్రశేఖర్, హరిహరనాథ్, సునీల్ పాల్గొన్నారు. మల్లాపూర్ మండలం వాల్గొండ, సిరిపూర్ గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. పెగడపల్లి మండలంలోని పలు ఆలయాల్లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకలకు విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరయ్యారు.



మల్లాపూర్: వాల్గొండలో సీతారాముల కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



కోరుట్ల: పట్టణంలో సీతారాముల కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

## తండ్రిపై కొడుకు దాడి

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 6 : మల్యాల మండలం రాజారం గ్రామానికి చెందిన నాగరాజుపై అతని కొడుకు నరేశ్‌దాడి చేశాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగరాజు రెండో వివాహం చేసుకుని అదే గ్రామంలో నివసిస్తున్నాడు. నాగరాజు, అతని రెండో భార్య టీఆర్‌నగర్‌లోని కొడుకు నరేశ్ ఇంటికి వచ్చారు. కాగా, ఆస్తి విషయంలో ఇద్దరికి మాటా మాటా పెరిగింది తండ్రిని నరేశ్ తోసేయడంతో నాగరాజు తలకు గాయాలయ్యాయి. కొడలితో విసిరేయగా, నాగరాజు రెండో భార్య కాలికి గాయమైంది. గమనించిన స్థానికులు జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

## వృద్ధులు ఆత్మస్థైర్యంతో ఉండాలి

కలెక్టరేట్, ఏప్రిల్ 6 : జీవన మలిదశలో ఉన్న వృద్ధులు ఆత్మస్థైర్యం పెంపొందించుకుని జీవనం సాగించాలని, తెలంగాణ వయో వృద్ధుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం.రాజవీరు సూచించారు. వృద్ధాప్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముందుకు సాగాల్సిన తీరుపై ఆదివారం నగరంలోని తీగలగుట్టపల్లిలో గల ఆసంఘం జిల్లా కార్యాలయంలో వృద్ధులకు అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, వృద్ధాశ్రమాలు ఏర్పడేందుకు మొదటి కారణం కుటుంబ వ్యవస్థలో వస్తున్న మార్పులేనన్నారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే సంతానంపై తమకు సమాచారమందిస్తే, వారిపై చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు సమాచారమిస్తామన్నారు. కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించి, బాధిత వృద్ధులకు న్యాయం జరిగేలా తమవంతుగా కృషి చేస్తామన్నారు.

## మామిడిపల్లిలో చోరీ

కోనరావుపేట, ఏప్రిల్ 6: రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో ఓ ఇంట్లో చోరీ జరిగింది. ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. మామిడిపల్లికి చెందిన షేక్ హుస్సేన్‌బీ భర్త చనిపోవడంతో ఇంట్లో ఒంటరిగా ఉంటోంది. ఈ నెల 3న గ్రామంలోని పెద్ద కుమారుడు అబ్దుల్ ఇంటికి వెళ్లి అక్కడే ఉన్నది. ఇదే అదనుగా భావించిన దుండగులు ఈనెల 4న రాత్రి వేళ తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. వస్తువులను చిందర వందర పడేయడంతోపాటు బీరువాలోని ఎనిమిది తులాల బంగారు ఆభరణాలు, 20 తులాల వెండి పట్ట గొలుసులు అపహరించారు. ఆదివారం ఇంటి పక్కన ఉన్న చిన్న కోడలు కింద పడి ఉన్న తాళం చూసి భర్త షబ్బీర్‌కు సమాచారమిచ్చింది. షబ్బీర్ కుటుంబ సభ్యులతోపాటు పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్ఐ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. షేక్ హుస్సేన్ బీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే, ఈనెల 4న షేక్ బీ హుస్సేన్ బీ ఇంటి సమీపంలోని నిమ్మరాజుల లక్ష్మి ఇంటి తాళాన్ని కూడా దొంగలు పగులగొట్టారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★మా కంపెనీలో పనిచేయుటకు స్త్రీ, పురుషులు 6 గురు కావలెను. వయస్సు: 30 సం||లోపు వారు. ఉచిత వసతి. ఎలాంటి చదువు అవసరం లేదు. జీతం: 12,000/- నుండి 15,000/- వరకు సెల్: 9849316058.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే


3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

## బులియన్ అధ్యక్షుడిగా వంగల మురళి



గెలుపొందిన అభ్యర్థులతో సంఘం సభ్యులు

జగిత్యాల, ఏప్రిల్ 6: జగిత్యాల స్వర్ణ రజత వర్తక సంక్షేమ సంఘం (బులియన్) అధ్యక్షుడిగా వంగల మురళి విజయం సాధించినట్లు ఎన్నికల కమిటీ సభ్యులు తెలిపారు. పట్టణంలోని సంఘ భవనంలో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ఈఎన్నికల్లో అధ్యక్షుడిగా వంగల మురళి, ప్రధాన కార్యదర్శిగా సింహరాజు చంద్రశేఖర్, కోశాధికారిగా ఇల్లెందుల రవి ఎన్నికైనట్లు ఎన్నికల కమిటీ సభ్యులు తుమ్మనపెల్లి గంగాధర్, గట్టు వామన్, దురిశెట్టి శ్రీనివాస్, గంగాధర్ తెలిపారు. గెలుపొందిన అభ్యర్థులను సంఘ సభ్యులు అభినందించారు.

## రాజగోపురం నిర్మాణానికి భూమిపూజ

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 6: మండలంలోని వేంపేటలో వేంకటేశ్వర స్వామి ఆలయ రాజగోపురం నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదివారం భూమిపూజ చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ కమిటీ, వీడీసీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ గోరుమంతుల ప్రవీణ్, కొమ్ముల రాజరెడ్డి, శేఖర్‌రెడ్డి, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్మరణ కార్యక్రమం

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 6: భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఐసీసీఐ కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్, టీపీసీసీ కార్యదర్శి బండ శంకర్, మాలమహానాడు ఇండియా అధ్యక్షుడు చిత్తరి ప్రభాకర్, నాయకులు కొప్పుల వెంకటరమణ, కంటే అంజయ్య, బిరుదుల లక్ష్మణ్, కాయితి శ్రీనివాస్, నర్ర రాజేందర్, దాసరి లక్ష్మణ్, పల్లె రవి, బొల్లం రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు కిట్ల పంపిణీ



పారిశుధ్య కార్మికురాలికి సామగ్రి కిట్ అందజేస్తున్న కమిషనర్ స్పందన

జగిత్యాల, ఏప్రిల్ 6: జగిత్యాల మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఆదివారం సామగ్రి కిట్లను పంపిణీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ స్పందన తెలిపారు. సోమవారం సాయంత్రం వరకు అన్ని జోన్ల కార్మికులకు సామగ్రి కిట్ల పంపిణీ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీ సేవా సంఘం సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు రసీదు ఇస్తున్న సంఘం అధ్యక్షుడు మురళీ

మారుతీనగర్, ఏప్రిల్ 6: మెట్‌పల్లి పట్టణంలోని 7వ వార్డు పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు గుంటుక మురళీ ఆధ్వర్యంలో ఆదివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. సంఘం ప్రధాన కార్యదర్శి ప్రసాద్, ఉపాధ్యక్షుడు సంతోష్‌కుమార్, కోశాధికారి గంగాధర్, సభ్యులు పాల్గొన్నారు.

## సరస్వతీ విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవం

కోరుట్ల, ఏప్రిల్ 6: పట్టణంలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఆదివారం శ్రీరామనవమిని పురస్కరించుకొని విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రబంధకారిణి కార్యదర్శులు చంద్రం, రమ్య, సమితి కార్యదర్శి శంకర్, ఉపాధ్యక్షుడు రాజ గంగాధర్, సభ్యులు రాజేశం, రాజగంగారం, ప్రబంధ కారిణి సహ కార్యదర్శి సందీప్, సభ్యులు శివప్రసాద్, అమర్‌నాథ్, విశాల్, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్ పాల్గొన్నారు.



ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న పాఠశాల నిర్వాహకులు